క్లుప్తంగా

వీవీసీ ట్రస్ట్ సేవలు అభినందనీయం..


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఖమ్మంఅర్బన్: వీవీసీ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవలు అభినందనీయమని డిప్యూటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. ఆదివారం నగరంలోని ఖమ్మం వీవీసీ గార్డెన్‌లో వెంకటరమణ ఆటోమొబైల్స్ ఫౌండర్ వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి, తుమ్మల మాట్లాడుతూ... వీరయ్య చౌదరి స్థాపించిన సంస్థను కుమారుడు వీవీసీ రాజా మరింత విస్తరించి ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా అందజేస్తున్న వైకుంఠరథాలు, తాగునీటి ట్యాంకర్లను ప్రారంభించారు.

వైద్య శిబిరం

నేలకొండపల్లి: మండల కేంద్రంలో నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ పరీక్షలు, 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. రూ.100కే నెలకు సరిపడ మందులను ఉచితంగా అందించారు. మాటూరి శేషగిరి–సుగుణ అల్పాహారం అందించారు. వసుంధర కాలేజీ ప్రిన్సిపాల్ ఈగ అనిల్‌కుమార్, విద్యార్థులు, ఆర్‌ఎంపీలు బండి పుష్పలత, తానీషా, నాగేశ్వరరావు వైద్య సేవలు అందించారు. రామారావు, సభ్యులు నాగేశ్వరరావు, వల్లంచెట్ల భాస్కర్‌రావు, సామాల మల్లిఖార్జున్‌రావు, బొడ్డు బాబు, షేక్ రహీమ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ ఆదేశాలను అనుసరించకుండా ముందగానే పరీక్షలు నిర్వహించిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి జిల్లా వ్యాప్తంగా 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఎస్‌ఏ 2 పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా కొన్ని ప్రైవేటు పాఠశాలలు ముందుగానే పరీక్షలు నిర్వహించడంతో ప్రశ్నాపత్రాలు లీకై ఇతర పాఠశాలల విద్యార్థులకు తెలిసిందన్నారు. దీనిపై విచారణ జరిపించాలన్నారు. ఈ పాఠశాలలకు షోకాజ్ నోటీసులు అందించినట్లు డీఈవో తెలిపారని, నోటీసులు ఇవ్వడం కాదని, వారి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు ప్రతిష్ఠ

కామేపల్లి: నేడు నెమలిపురి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు మంత్రోచ్ఛరణల నడుమ ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీ చరణ్ రెడ్డి పాల్గొన్ని పూజలు చేశారు. నేడు ప్రతిష్ట కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ది ఫ్యామిలీ స్టార్
వినోద	టిల్లు 2
సాయిరాం	బడేమియా చోటే మియా
ఆదిత్య	గీతాంజలి మళ్లీ వచ్చింది
శ్రీనివాస	మంజుమ్మల్ బాయ్స్
సుందర్	లవ్‌గురూ

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	5
వంకాయ	16		20
బెండకాయ	16	పాలకూర	2
పచ్చిమిర్చి	38		10
కాకర	40	చుక్కకూర	2
బీర	40		10
దొండ	20	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	66	గోంగూర	2
గోరుచిక్కుడు	30		10
క్యాబేజీ	30	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	44		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	70		20

-ఖమ్మం వ్యవసాయం

పేరుకుపోతున్న బకాయిలు..!

కేఎంసీ భవనాల అద్దె వసూళ్లలో జాప్యం

- తక్కువ ధరలకే అద్దెకు ఇచ్చిన అధికారులు


స్టేషన్‌రోడ్డులోని మినీ అద్దె దుకాణాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో దుకాణాలు నిర్వహించేందుకు ఏ దిక్కున చూసినా చిన్న గదికి కూడా వేల రూపాయల అద్దెలు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ఖమ్మంలో వ్యాపారం విస్తరించడంతో భవనాలకు అద్దెలు అదే స్థాయిలో పెరిగాయి. వ్యాపార ప్రాంతాల్లో ప్రైవేట్ భవనాల్లో చిన్న గది కూడా రూ.10 వేలకు పైగా కిరాయి ఉంటుంది. వ్యాపారాలు అదే స్థాయిలో ఉండడంతో వ్యాపారులు అద్దెలు చెల్లించేందుకు వెనకాడడం లేదు. కానీ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం ఆదాయం అంటే చేదు అన్నచందంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అద్దె భవనాలకు కిరాయిలు పెంచడం మాని, వాటి బకాయిలను వసూలు చేయడంలోనూ అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అనేక దుకాణాలకు సంబంధించిన అద్దెలు నెలల తరబడి చెల్లించడం లేదని తెలుస్తోంది.

తక్కువ ధరలకే..

మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి నగరంలో 110 వరకు అద్దె భవనాలు ఉన్నాయి. వీటిని కేఎంసీ అధికారులు దుకాణాల నిర్వాహణకుఅద్దెలకు ఇచ్చారు. ఈ భవనాలకు సంబంధించి అద్దెలు చాలా తక్కువ ధరలకే దుకాణాల నిర్వాహకులకు ఇచ్చారనే విమర్శలున్నాయి. రైల్వేస్టేషన్ రోడ్డు, పాత బస్టాండ్, పాత మున్సిపల్ కార్యాలయం, పెవిలియన్ మైదానం, మెప్మా కార్యాలయ భవనం ప్రాంతాల్లో అద్దె గదులు ఉన్నాయి. అయితే అధికారులు ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా ధరలను నిర్ణయించారు. ప్రైవేట్ భవనాలతో పోల్చితే ఈ భవనాలకు అద్దెలు చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

వసూళ్లపై నీలినీడలు..

కేఎంసీకి సంబంధించిన దుకాణాల గదులను తక్కువ ధరలకు కిరాయికి ఇవ్వడంపై అధికారులపై అనేక విమర్శలు ఉన్నాయి. అద్దెలకు ఇచ్చిన షాపులకు సంబంధించి కిరాయిలను సకాలంలో వసూలు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. అనేక దుకాణాలకు సంబంధించి అద్దెలు ఐదారు నెలలకు పైగా చెల్లించడం లేదని తెలుస్తోంది. దుకాణాల నిర్వాహకుల నుండి అద్దెలు వసూలు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి. రెవెన్యూ అధికారులు అద్దెలు వసూలు చేయడం తమ పనికాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, అందుకే అద్దె బకాయిలు భారీగా పేరుకపోతున్నాయనే చర్చ జరుగుతుంది.

రెడ్ నోటీసులు జారీ..


అధికారులు సిద్ధం చేసిన రెడ్ నోటీసు

అద్దె భవనాలకు సంబంధించి కిరాయిలు చెల్లించడంలో దుకాణాల నిర్వాహకులు ముందుకు రావడం లేదు. నెలల తరబడి అద్దెలు రాకపోవడంతో కేఎంసీ కమిషనర్ అధికారుల నుండి వివరాలను ఆరా తీసినట్లు తెలిసింది. అద్దెలు రాకపోవడంతో కేఎంసీకి వచ్చే ఆదాయం కోల్పోతుండడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. షాపుల నిర్వాహకులకు నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు అద్దెలు చెల్లించని దుకాణాల నిర్వాహకులకు రెడ్ నోటీసులు అందజేస్తున్నారు. దీనిపై కేఎంసీ రెవెన్యూ అధికారులను వివరణ కోరగా అద్దెలు చెల్లించని దుకాణ నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తున్నామని, అద్దెల వసూళ్లపై దృష్టి సారించినట్లు తెలిపారు.

అంతుచిక్కని జ్వరాలతో నరకయాతన

- హైదర్‌సాయిపేటలో నెల రోజులుగా జ్వరాల బారిన ప్రజలు
- కాళ్ల నొప్పులతో కదలలేని స్థితిలో అవస్థలు


జ్వరం నొప్పులతో బాధపడుతున్న రమణమ్మ

తిరుమలాయపాలెం: మండలంలోని హైదర్‌సాయిపేటలో అంతుచిక్కని జ్వరాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నెలరోజుల నుంచి ప్రతీ ఇంటిలో ఇద్దరు ముగ్గురు చొప్పున మంచం బారిన పడుతూ అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సుమారు 1,500 మంది జనాభా ఉండగా వీరిలో సగం మందికి పైగా జ్వరాల బారిన పడ్డారంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ఎండల తీవ్రత వాతావరణ మార్పులతో ప్రతీ గ్రామంలో కొద్దిమంది జ్వరాల బారిన పడడం సహజం. నెలరోజులుగా జ్వరంతో పాటు ఒళ్లు నొప్పులు, చేతుల జాయింట్ల వద్ద నొప్పులతో కాలుతీసి కాలుపెట్టలేని స్థితిలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన నేతగాని రమణమ్మ జ్వరం కాళ్ల నొప్పులతో నడవలేని స్థితిలో తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ఒంటరిగా ఉంటున్న ఆమెను చూసుకునేందుకు కూతురు వేరే గ్రామం నుండి వచ్చి సేవలు చెయ్యాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇలాంటి పరిస్థితులు అనేకం ఉన్నాయి. ప్రజలు జ్వరాల బారిన పడిన సమాచారం తెలుసుకున్న వైద్యులు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపినా ఎలాంటి ఫలితం లేకుండాపోతుంది. తమ గ్రామానికే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందనే భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామానికి సరఫరా అవుతున్న నీటి వల్ల జ్వరాలు, నొప్పులు వస్తున్నాయా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ రోజు స్థానిక ఏఎన్‌ఎం, ఆశాలు, హెల్త్ సూపర్‌వైజర్లు గ్రామంలో క్యాంపులు పెట్టి మందులు అందిస్తున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. ప్రత్యేక వైద్యాధికారులు గ్రామంలో శిబిరం ఏర్పాటు చెయ్యడంతో పాటు జ్వరాలు, వళ్లు నొప్పులకు కారణం ఏమిటో పరీక్షించి తమను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జ్వరంతో పనులు చేసుకోలేకపోతున్నా..



జ్వరం నొప్పులతో పనులు కూడా చేసుకోలేకపోతున్నా. నొప్పులతో ఇలాంటి జ్వరం ఎప్పుడు రాలేదు. మా గ్రామంలోనే అందరికి జ్వరాలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జ్వరాలను నివారించడానికి క్యాంపు నిర్వహించి

– అఫ్జల్‌మియా, జ్వర బాధితుడు, హైదర్‌సాయిపేట

నొప్పులు తట్టుకోలేకపోతున్నా..



కాళ్లు, ఒళ్లు నొప్పులతో నడవలేకపోతున్నా. జ్వరం వచ్చి తగ్గిన తర్వాత నొప్పులు ఎక్కువయ్యాయి. మందులు వాడుతున్నా ఫలితం లేదు.

–పేరమ్మ, హైదర్‌సాయిపేట

రక్తనమూనాలు సేకరిస్తాం

గ్రామంలో క్యాంపు నిర్వహించి మందులు అందజేశాం. ప్రస్తుతం జ్వరాలు కొంత అదుపులో ఉన్నాయి. మరోసారి క్యాంపు ఏర్పాటు చేసి రక్తనమూనాలు సేకరిస్తాం.

– డాక్టర్ రామారావు

చెరువులను పరిశీలించిన అధికారులు


చాకిరేవుకుంటను పరిశీలిస్తున్న అధికారులు

కామేపల్లి: మండలంలోని కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చాకిరేవుకుంటను జిల్లా ఏడీ మైనింగ్ శాఖ కార్యాలయ సిబ్బంది ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలువురు రైతులు చెరువు మట్టి కొరకు దరఖాస్తు చేసుకుని మట్టి తోలకాలు చేపట్టారు. అధికారుల అనుమతి మేరకు చెరువుల్లో ఎంత మట్టిని తరలించారో కొలతలు వేసి రికార్డు చేశారు. ఈ వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీ శ్రీనివాసరావు, టీఏ సంతోష్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐ సక్రు, ఇరిగేషన్ శాఖ ఏఈ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: అందరూ పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కోరారు. ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అశ్రద్ధ చేయకుండా తగు అధికారిక ప్రక్రియ పూర్తి చేసి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు


ట్యాంకును పరిశీలిస్తున్న సీఈ శ్రీనివాస్

తిరుమలాయపాలెం: వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ సి.ఈ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని తిరుమలాయపాలెం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీరతండా, రాకాసితండా గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలను తెలుసుకున్నారు. వేసవిలో ఇబ్బందులు తలెత్తకుండా రక్షిత మంచినీటి పథకాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని అవసరమైతే ప్రైవేటు వ్యక్తుల బోర్లు, బావులతో తాగునీరు సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సదాశివ డి.ఈ మురళీకృష్ణ ఎ.ఈ రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ కవాతు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

తిరుమలాయపాలెం: పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు. మండలంలోని పాతర్లపాడు, జల్లెపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాల్లో కవాతు నిర్వహించి ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గిరిధర్‌రెడ్డిపాల్గొన్నారు.

ప్రకృతి జీవన విధానం కొనసాగించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రకృతి జీవన విధానం కొనసాగించాలని ప్రకృతి వైద్యుడు డాక్టర్ వై.రామచంద్రరావు కోరారు. ఆదివారం స్థానిక రిటైర్డు ఉద్యోగ సంఘ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్యాణం కృష్ణయ్య, సుబ్బయ్య, నెహ్రూనగర్ యూనిట్ అధ్యక్షుడు రాధాకృష్ణారావు, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఆంజనేయులు, రామస్వామి, నాగాచారి, టి.జనార్దన్, వేణు, పూర్ణచంద్రరావు, బాబురావు, గోవిందు రాజారావు, రమేష్, సర్వర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు

కామేపల్లి: కామేపల్లిలో అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యాన సాయిబాబా మందిరంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిపారు. గురుస్వాములను ఘనంగా సత్కరించి, భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి పడిపూజ నిర్వహించారు.

జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాటాలు

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థి విప్లవ ఉద్యమ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి స్ఫూర్తితో యువత మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి.రాకేష్, డివిజన్ కార్యదర్శి జై భరత్ యువతకు పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి వర్ధంతి ఆదివారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ డివిజన్ అధ్యక్షుడు మంద సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. ఆయన ఉద్యమ స్ఫూర్తితో నేటి తరం యువత, విద్యార్థులు సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రవీందర్, సునీల్, అశోక్, సాగర్, వేదిక, జగీత్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు విస్తృతం చేస్తాం


మాట్లాడుతున్న లెనిన్

నేలకొండపల్లి: భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సేవలు విస్తృత పరిచేందుకు కార్యచరణను రూపొందిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. అధ్యక్షుడు మాట్లాడారు.. సంఘం బలోపేతం కోసం సభ్యులను చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, ఉపాధ్యక్షుడు రవీంద్ర, గంధాధర్, ఈసీ సభ్యులు రేలా నరసింహారెడ్డి, గెల్లా జగన్‌మోహన్ రావు, వెంకటరమణ గుప్తా, యలమద్ది లెనిన్, పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన అందరికీ అనుసరణీయం


ఖమ్మంవ్యవసాయం: జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో..


ఖమ్మం లీగల్: మాట్లాడుతున్న జగ్జీవన్‌కుమార్


ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ బాలుర బీ వసతిగృహంలో ..


ఖమ్మం సహకారనగర్: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రక్తదానం..


ఖమ్మంరూరల్: ఎం వెంకటాయపాలెంలో..

ఖమ్మం లీగల్: భారత రాజ్యాంగ ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు అందరికీ అనుసరణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బిఎస్ జగ్జీవన్ కుమార్ అన్నారు. బాబా సాహెబ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా బార్ అసోసియేషన్లు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎం. అర్చనాకుమారి, మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి చింతనిప్పు వెంకట్ పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు ప్రభుత్వ, ప్రవేటు, పార్టీ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం, పోలిశెటిగూడెం, ఎంవెంకటాయపాలెంలో కేవీపీఎస్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పి. సత్యనారాయణ, ఏపూరి వరప్రసాద్, బాలరాజే, పుల్లారావు, ధనమ్మ, మహేష్, ఉమ పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జెడ్పీసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అల్లిక అంజయ్య, శ్యామ్‌రాథోడ్, నున్నా రవి, సుదర్శన్, వీరస్వామి, ప్రతాప్, లక్ష్మినరసింహారావు, భవాని, అనిత,వెంకట్, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. పూలే ,అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్ దాసరి రాజశేఖర్ ,గుంతేటి వీరబద్రం, బసవయ్య, వెంకటరమణ, విజయ్‌కుమార్, శోభానాయక్, ఏకలక్ష్మి, కిషన్ నాయక, రెహమాన్ పాల్గొన్నారు. డ్రీమ్ శైలర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తెలంగాణ ఉద్యమకారుడు నందిగామ రాజ్‌కుమార్ జాని, సీఈఏ సందీప్, గణేష్, ప్రణయ్, గాంధీ, మేనేజర్లు వంశీ, నాగవంశీ, చేయదేవి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ కేవీకృష్ణారావు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ బీసీ సంక్షేమసంఘం, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో అన్నదానం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఖమ్మంవ్యవసాయం: జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఈ సురేందర్, అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. టౌన్ విద్యుత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డీఈ ఎస్.రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీవోస్), టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో, పిండిప్రోలు, కొక్కిరేణి, బచ్చోడు, హస్నాబాద్ తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కూసుమంచి: మండలంలోని పాలేరులో యువకులు అంబేద్కర్ చిత్రపటాలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం గైగోళ్లపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి నివాళులర్పించారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై కె.కోడేత్రాచు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బంది ఖాసిం, రామకృష్ణ పాల్గొన్నారు.

కామేపల్లి: మండల వ్యాప్తంగా అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, గింజల నరసింహారెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు, మేకల మల్లిబాబయాదవ్, లక్ష్మయ్య, అనురాధ, సునీత ఉన్నారు.

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.


ఖమ్మంమామిళ్లగూడెం: డ్రీమ్ శైలర్ ఆధ్వర్యంలో ర్యాలీ..


కూసుమంచి: పాలేరులో ర్యాలీ..


నేలకొండపల్లి: పోలీస్‌స్టేషన్‌లో..


కామేపల్లిలో..


తిరుమలాయపాలెం: బచ్చోడులో..


రఘునాథపాలెంలో..

అన్నదానం


ఖమ్మంమయూరిసెంటర్: భోజనం వడ్డిస్తున్న నాయకులు


ఖమ్మం మామిళ్లగూడెం: బాలు చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 50వ డివిజన్‌లో కార్పొరేటర్ రాపర్తి శరత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి అన్నదానం ప్రారంభించారు. నాయకులు బీరెడ్డి రమేష్‌రెడ్డి, గంట భీమయ్య, చప్పిడి నరేందర్, మిరియాల సత్యనారాయణ, రఫీ, కందుల వెంకన్న, గోపి, రమేష్, కందుల శాంత, పుల్లమ్మ, దేవ, సరస్వతి, సుజాత పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం త్రీటౌన్‌లోని శ్రీ కన్యకపరమేశ్వరి ఆలయం వద్ద వృద్ధులకు, దివ్యాంగులకు, భిక్షాటన చేసే వారికి పండ్లు, రొట్టెలతో పాటు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు బాలు, ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక, పందివేణు, సైదులు, గట్టికొండ చుక్కయ్య, పడిశాల వీరస్వామి, కోటయ్య, సీతారాములు, కె.కాశయ్య తదితరులు పాల్గొన్నారు.